క్లుప్తంగా

ఐటీఐలో వాక్-ఇన్ అడ్మిషన్లు

మన్ననూర్: స్థానిక ఆర్‌ఐటీఐ (మన్ననూర్)లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి గాను వాక్-ఇన్ అడ్మిషన్ల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తులు కోరుతున్నట్లు ఐటీఐ ప్రిన్సిపాల్ జయమ్మ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత ఆసక్తి కలిగిన అభ్యర్థులు అక్టోబర్ 1వ తేదీ నుంచి 8వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. వివరాల కోసం సెల్: 8096035178 నంబర్‌ను సంప్రదించాలని పేర్కొన్నారు.

ఈవీఎంల పరిశీలన



నాగర్‌కర్నూల్: జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ఈవీఎం యంత్రాల అవగాహన సదస్సుకు శనివారం అడిషనల్ ఎస్పీ రామేశ్వర్ హాజరయ్యారు. ఈవీఎం యంత్రంతో ఓటు వేసే విధానాన్ని, పనితీరును ఆయన పరిశీలించారు. అందరికి ఈవీఎంలపై అవగాహన ఉండాలన్నారు.

గణనాథుడికి ఎస్‌ఐ పూజలు



పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంలోని గంగపుత్ర యువజన సంఘం ఆధ్వర్యంలో తెలుగువీధిలో ఏర్పాటు చేసిన గణనాథుడికి ఎస్‌ఐ రాజు, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు నాగరాజు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గంగపుత్ర యువజన సంఘం సభ్యులు భక్తులకు అన్నదానం చేశారు. బాలపీర్, రాజు, సలేశ్వరం, శ్రీను, రాముడు, రామస్వామి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

దుశర్ల సత్యనారాయణకు సన్మానం

చారకొండ: రాష్ట్ర జల సాధన సమితి వ్యవస్థాపకుడు దుశర్ల సత్యనారాయణ శనివారం మండల కేంద్రానికి తన స్నేహితులకు కలుసుకునేందుకు వచ్చారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు, నాయకులు, జర్నలిస్టులు గ్రామంలో ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా దుశర్ల సత్యనారాయణ మాట్లాడారు. తాగు, సాగునీరు కోసం ఎన్నో ఉద్యమాలు చేశామని గుర్తు చేశారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ గుర్వయ్య గౌడ్, మర్రిపల్లి సర్పంచ్ నరేష్ నాయక్, గ్రామస్తులు ఉన్నారు.

పదవీ విరమణ సహజం



అచ్చంపేట రూరల్: ప్రతి ఉద్యోగికి పదవీవిరమణ సహజమని గెజిటెడ్ హెచ్‌ఎంల సంఘం జిల్లా అధ్యక్షుడు జె. శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణ సాయినగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వర్తించి ఉద్యోగ విరమణ పొందిన ఆఫీస్ సబార్డినేటర్ మహబూబ్ బీను ఆయన సన్మానించారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంలు జీవన్‌కుమార్, అర్జునయ్య, సుదర్శన్, లక్ష్మారావు, హన్మంత్‌రెడ్డి, షబ్బీర్, బురాన్, జాహంగీర్, మంజూర్, వెంకటేశ్వర్‌రావు, గఫార్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

పంచాయతీ ఆపరేటర్ల సమ్మె



నాగర్‌కర్నూల్‌రూరల్: జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్లకు కనీస వేతనం అమలు చేయాలని ఆ సంఘం అధ్యక్షుడు అధ్యక్షుడు హసన్ డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమ్మె ఆపరేటర్లు నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఆపరేటర్‌లు పాల్గొన్నారు.

విద్యార్థుల ర్యాలీ

కొల్లాపూర్: గాంధీ జయంతిని పురస్కరించుకొని శనివారం పట్టణంలో సెయింట్ జోసెఫ్ పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ప్రధాన వీధుల గుండా ర్యాలీ కొనసాగింది. గాంధీ సూక్తులను ఫ్లెక్లార్డులపై ప్రదర్శించారు. అహింస, శాంతియుత మార్గంలో ప్రతి ఒక్కరూ పయనించాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్‌తో పాటు, ఉపాధ్యాయులు ఉన్నారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం

చారకొండ: హామీల అమలులో బీఆర్‌ఎస్ విఫలం అయ్యిందని అచ్చంపేట్ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ మోపతయ్య అన్నారు. శనివారం మండలంలోని అగ్రహారం, తాంతిగూడెం, చారకొండ గ్రామాల్లో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించారు. నిరంజన్, కాశన్న, సందూరి శ్రీను ఉన్నారు.

అధ్వానంగా మట్టిరోడ్లు

- ఏళ్ల తరబడిగా కొరవడిన రోడ్ల నిర్వహణ
- ఇరువైపులా కమ్ముకున్న చెట్లు



ఉప్పరిపల్లి- మామిళ్లపల్లి మధ్య కంపచెట్లు



కొరటికల్ పీడబ్ల్యూడీ వెల్టూరుకు వెళ్లే మట్టిరోడ్డు ఇలా..

ఉప్పునుంతల: మండల కేంద్రం నుంచి గ్రామాలకు అనుసంధానంగా ఉన్న మట్టి రోడ్లు అధ్వానంగా తయారయ్యాయి. కొన్నేళ్లుగా మట్టి రోడ్ల నిర్వహణలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు పూర్తిగా బురదమయంగా మారి గోతులు ఏర్పడ్డాయి. వాహనదారులు నరక యాతన అనుభవిస్తున్నారు. మండల కేంద్రానికి వెళ్లేందుకు గ్రామాల ప్రజలు అవస్థలు పడుతున్నారు. దీనికి తోడు కంపచెట్లు కమ్ముకోవడంతో గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

మట్టి రోడ్లు ఇలా..

ఉప్పునుంతల మెయిన్ రోడ్డును, పల్కపల్లి వైపు వెళ్లే రోడ్డును కలుపుతూ బైపాస్ రోడ్డు మాదిరిగా ఉన్న బర్లడొంక రోడ్డు గోతులపడి పూర్తిగా దెబ్బతిన్నది. మండల కేంద్రం నుంచి పెద్దాపూర్ వరకు, ఉప్పునుంతల నుంచి మొల్గర వరకు ఉన్న మట్టి రోడ్ల వెంట కంపచెట్లు కమ్ముకున్నాయి. ఉప్పరిపల్లి నుంచి మామిళ్లపల్లి వరకు ఉన్న ఉన్న మట్టిరోడ్డుపై గోతులుపడ్డాయి. దాసరల్లిపల్లి నుంచి పెద్దాపూర్ వరకు, సదగోడు నుంచి తిర్మలాపూర్ వరకు, ష్యాండ్ క్వారీ రోడ్డు నుంచి కొరటికల్ వరకు, కొరటికల్ నుంచి చాకలి గుడిసెల వరకు మట్టి రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి, గుట్టమీది తండా వరకు ఉన్న మట్టి రోడ్డు అధ్వానంగా తయారైంది. అదేవిధంగా కొరటికల్ పీడబ్ల్యూడీ రోడ్డు నుంచి వెల్టూరు వరకు ఉన్న లింక్‌రోడ్డు పరిస్థితి మరింత ఇబ్బందిగా ఉంది. రోడ్ల నిర్వాహణ లేకపోవడంతో పక్కన పొలాలు ఉన్న రైతులు కూడా ఇదే అదునుగా భావించి రోడ్లకు దగ్గరంగా దున్నతూ డొంకలుగా మార్చుతున్నారు.

మరమ్మతు చేపట్టాలి



ఉప్పునుంతల నుంచి పల్కపల్లి వెళ్లే రోడ్డును కలుపుతూ మెయిన్ రోడ్డు వరకు ఉన్న మట్టి రోడ్డు పూర్తిగా దెబ్బతింది. గుంతలు ఏర్పడటంతో చిన్నపాటి వర్షానికే మడుగులను తలపిస్తున్నాయి. ఇరువైపులా చెట్లు కమ్ముకొని డొంకగా మారింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి మట్టిరోడ్లకు మరమ్మతు చేపట్టాలి.

– పుల్లయ్య, రైతు, ఉప్పునుంతల

పాలమూరు ప్రజాగర్జన విజయవంతం చేయాలి



వెల్దండ: మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించే పాలమూరు ప్రజాగర్జనను విజయవంతం చేయాలని అసెంబ్లీ కన్వీనర్ శేఖర్‌రెడ్డి కోరారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యఅతిథిగా ప్రధాని నరేంద్రమోదీ హాజరవుతారని పేర్కొన్నారు. కల్వకుర్తి అసెంబ్లీ పరిధి నుంచి 120 ఆర్టీసీ బస్సులు, 80 ప్రైవేట్ వాహనాలలో మొత్తం 10వేల జనాభా తరలివెళ్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో సింగిల్‌విండో మాజీ చైర్మన్ మోహన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ జంగయ్య యాదవ్, ఆంద్రయ్య, రామస్వామి ఉన్నారు.

కల్వకుర్తిరూరల్: ప్రధాని నరేంద్రమోదీ ఉమ్మడి జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రాఘవేందర్‌గౌడ్ కోరారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజాగర్జన సభకు ఉమ్మడి జిల్లాలోని రైతులు, యువకులు, కార్మికులు, మహిళలు పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు.

ముదిరాజుల సింహగర్జన సభకు తరలిరావాలి



నాగర్‌కర్నూల్‌రూరల్: జిల్లా కేంద్రంలో బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకుడు కాన్షారాం 17వ వర్ధంతి సందర్భంగా అక్టోబర్ 9వ తేదీన ముదిరాజు సింహగర్జన సభ నిర్వహిస్తున్నట్లు నాయకుడు సుధీర్ తెలిపారు. ఈ మేరకు శనివారం మహాసభకు సంబంధించిన వాల్‌పోస్టర్‌లను ఆయన విడుదల చేశారు. కార్యక్రమంలో రామస్వామి, రమేశ్, గణేశ్, శేఖర్, సుధీర్, ప్రదీప్, కొత్తపల్లి కుమార్, మోహన్ రెడ్డి, పృథ్వీరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎరువులు అందుబాటులో ఉంచుతాం

పెంట్లవెల్లి: రైతులకు ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని సింగిల్‌విండో చైర్మన్ విజయరామారావు అన్నారు. శనివారం మండల కేంద్రంలో సహకార వ్యవసాయ కార్యాలయంలో సింగిల్ విండో చైర్మన్ అధ్యక్షతన సభ్యులతో, రైతులతో వ్యవసాయ సహకార మహాజన సభ నిర్వహించారు. రైతుల రుణమాఫీ, ఎరువులు, విత్తనాలు ఇతర సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా సింగిల్‌విండో చైర్మన్ మాట్లాడుతూ నెల రోజుల నుంచి రైతులకు 6150 యూరియా బస్తాలు, రూ.8.50 రుణమాఫీ చెక్కులు అందించామన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ సత్యం, బాలరాజు, గడ్డం శేఖర్, ఈశ్వరయ్య, నాయకులు సురేందర్‌గౌడ్, పల్లెనాగరాజు, సీఈఓ వెంకట్, రామకృష్ణ, రైతులు పాల్గొన్నారు.

రుణమాఫీ లబ్ధిదారుల వివరాలు ఇవ్వండి



కల్వకుర్తిరూరల్: ప్రభుత్వం చేపట్టిన రుణమాఫీ రైతులను గందరగోళానికి గురిచేస్తుందని భారత్ గ్యాస్ కిసాన్‌సన్ నియోజకవర్గ అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని అన్ని బ్యాంక్ మేనేజర్‌లకు రైతుల రుణమాఫీ లబ్ధిదారుల వివరాలు ఇవ్వాలని వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో హనుమంత్‌రెడ్డి, అంజన్‌రెడ్డి, హుస్సేన్, రామస్వామి, శ్యాంసుందర్‌రెడ్డి పాల్గొన్నారు.

పొర్లుదండాలతో నిరసన

తెలకపల్లి: మండల కేంద్రంలోని కాంప్లెక్స్ కార్యాలయం ఎదుట శనివారం అంగన్‌వాడీ టీచర్లు రోడ్డుపై పొర్లుకుంటూ దండాలు పెడుతూ నిరసన తెలిపారు. అనంతరం గ్రంథాలయ చైర్మన్ హనుమంతురావు, ఎంపీపీ కొమ్ము మధు, ఎంపీటీసీ సభ్యుడు రమేష్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు గోపాస్ లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

కోడేరు: మండల కేంద్రంలో నిరవధిక సమ్మెలో భాగంగా అంగన్‌వాడీ టీచర్లు పొర్లుదండాలు పెడుతూ నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో స్వాతి, పద్మ, శిరీష, నాగమణి, వరలక్ష్మి, గోవిందమ్మ, భారతి, తదితరులు పాల్గొన్నారు.

సీరత్-ఉన్-నబీ స్టడీ మెటీరియల్ ఆవిష్కరణ



కందనూలు: మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకల్లో భాగంగా జిల్లా కేంద్రంలో అక్టోబర్ 29న నిర్వహించనున్న టాలెంట్ టెస్టుకు సంబంధించిన స్టడీ మెటీరియల్‌ను శనివారం పట్టణంలోని మేరాజ్ మసీద్‌లో మేరాజ్ మసీద్ మేనేజ్‌మెంట్ కమిటీ అధ్యక్షుడు అల్హాజ్ ముహమ్మద్ ముబీన్ అహ్మద్ ఖాన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10 నుంచి 20 సంవత్సరాలలోపు ముస్లిం విద్యార్థులు అర్హులన్నారు. జిల్లా కేంద్రంలోని వక్ఫ్ కార్యాలయం పక్కన బెస్ట్ ప్రింటర్స్ తో పాటు మసీదుల ఇమాం, మౌజన్ల వద్ద దరఖాస్తు ఫారాలు అందుబాటులో ఉన్నాయన్నారు. పూర్తి చేసిన దరఖాస్తు ఫారాలు ఈనెల 6వ తేదీ లోపు అందజేయాలన్నారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కొనసాగుతున్న ఎమ్మెల్యే మర్రి పాదయాత్ర

బిజినేపల్లి: పదేళ్ల ప్రజాప్రస్థానం మర్రన్న యాత్రలో భాగంగా శనివారం తిమ్మాజీపేట మండలంలోని ఆయా గ్రామాలు, గిరిజన తండాల్లో పాదయాత్ర కొనసాగింది. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ జక్కా రఘునందన్‌రెడ్డి, మండల నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల నిరసన



నాగర్‌కర్నూల్ నిరసన వ్యక్తం చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు



తెలకపల్లిలో..

నాగర్‌కర్నూల్‌రూరల్: జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో శనివారం ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అంతటి కాశన్న హాజరై సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు రూ.2వేల వేతనం పెంచాలని డిమాండ్ చేశారు. పార్వతమ్మ, అలివేలమ్మ, చిట్టెమ్మ, గౌరమ్మ పాల్గొన్నారు.

కల్వకుర్తి టౌన్: సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండల కేంద్రంలో ఎంఈఓ బాసునాయక్‌కు మధ్యాహ్న భోజన కార్మికులు వినతి పత్రం అందజేశారు.

తెలకపల్లి: మండల కేంద్రంలోని సమ్మె శిబిరంలో కార్మికులు ఒంటి కాలుపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. రైతు సంఘం రాష్ట్ర నాయకులు గోపాస్ లక్ష్మణ్ మద్దతు తెలిపారు. అనంతరం గ్రంథాలయ చైర్మన్ హనుమంతురావుకు, ఎంపీపీ కొమ్ము మధుకు వినతిపత్రం అందజేశారు.

తాడూరు: మండల కేంద్రంలోని ఆయా గ్రామాల ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన కార్మికులు ఎమ్మార్సీ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు.

కోర్టు ఆవరణలో స్వచ్ఛభారత్



నాగర్‌కర్నూల్ క్రైం: పరిసరాల శుభ్రతతో ఆరోగ్యంగా ఉంటామని జిల్లా జడ్జి రాజేష్‌బాబు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కోర్టు ఆవరణలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో జడ్జి మౌనిక, న్యాయవాదులు శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన ఎమ్మెల్సీ అనుచరులు

వెల్దండ: ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అనుచరుడు సింగిల్‌విండో డైరెక్టర్ శేఖర్, ఆయన అనుచరులు శనివారం నాగర్‌కర్నూల్‌లోని క్యాంప్ ఆఫీసులో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌ను కలిశారు. పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకు ఎమ్మెల్యే అభ్యర్థికి మద్దతు ఇస్తామని ఆయన పేర్కొన్నారు.

ఘనంగా శౌర్య జాగరణ రథయాత్ర

బిజినేపల్లి: మండలంలోని మంగనూర్‌లో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో శనివారం శౌర్య జాగరణ యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా గౌరవ అధ్యక్షుడు దొడ్డ నారాయణరెడ్డి మాట్లాడుతూ అయోధ్యలో శ్రీరామ మందిరంలోని విగ్రహాలకు ప్రాణప్రతిష్ఠలో భాగంగా అక్టోబర్ 14వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. తిరుపతయ్య, నాగేశ్వర్, శివయ్య, కృష్ణారెడ్డి, పరుశరాం, వెంకటయ్య, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి



కందనూలు: చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని మైనార్టీ పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ సుంకన్న అన్నారు. మైనార్టీ పాఠశాల, కళాశాలకు చెందిన విద్యార్థులు జోష్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడల పోటీల్లో ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయికి అర్హత సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను అభినందించి, శాలువాతో సత్కరించారు. కబడ్డీ, వాలీబాల్, బాడ్మింటన్, ఖోఖో, హ్యాండ్ బాల్, రన్నింగ్, లాంగ్ జంప్, హైజంప్, చెస్ మొదలగు ఆటలోల విజయ కేతనం ఎగురవేశారన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన



కోడేరు: మండల కేంద్రంలోని స్థానిక పోలీసుస్టేషన్‌లో సైబర్ నేరాలపై శనివారం ఎస్‌ఐ శేఖర్ రెడ్డి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యక్తిగత వివరాలు, బ్యాంకు అకౌంట్ నంబర్లు ఎవరితో చెప్పొద్దన్నారు. అపరిచిత వ్యక్తులపై సోషల్ మీడియాలో పరిచయం చేసుకోవద్దన్నారు. సైబర్‌నేరానికి గురైతే హెల్ప్‌లైన్ 1930 లేదా 100కు సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ రవి పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

కల్వకుర్తి టౌన్: పట్టణంలోని గాంధీనగర్ కాలనీలో శనివారం గ్యారంటీ స్కీంలపై కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్‌కుమార్ రెడ్డి, నాయకులు జగన్, రాహుల్, శ్రీకాంత్ రెడ్డి, చంద్రకాంత్, ప్రసాద్, గోపాల్, జంగయ్య, కార్యకర్తలు ఉన్నారు.

బిజినేపల్లి: కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన గ్యారంటీ స్కీంలను ప్రతి గడప గడపకు వివరించాలని కాంగ్రెస్ పార్టీ నాయకుడు కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని నందివడ్డెమాన్ గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా పలు గణేష్ మండపాల వద్ద పూజలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించి పార్టీ కార్యకర్తలతో సమావేశమయ్యారు.

నియోజకవర్గ అభివృద్ధికి కృషి



బీకే లక్ష్మాపూర్‌లో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు

అమ్రాబాద్: నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నానని ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. శనివారం మండలంలోని తెలుగుపల్లి, బీకే లక్ష్మాపూర్ తండా, లక్ష్మాపూర్ గ్రామాల్లో నూతనంగా నిర్మించబోయే గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు అదేవిధంగా మాధవానిపల్లిలో పల్లె దవాఖానా భవన నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేశారు. తెలుగుపల్లి, కుమ్మరోనిపల్లి గ్రామాల్లో బీసీ కమ్యూనిటీ హాల్‌ల నిర్మాణ పనులకు శంకుస్థానలతో పాటు ఆయా గ్రామాల్లో సీసీ రోడ్లను ప్రారంభించారు.

ఎమ్మెల్యేను నిలదీసిన కాంగ్రెస్ నాయకులు

గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడానికి బీకే లక్ష్మాపూర్ తండాకు వెళ్లిన ఎమ్మెల్యే గువ్వల బాలరాజును కాంగ్రెస్ నాయకులు నిలదీశారు. కాంగ్రెస్ పార్టీ జెండా దిమ్మెను కూల్చివేసి పంచాయతీ భవనాన్ని ఎలా నిర్మిస్తారని ప్రశ్నించారు. బీఆర్‌ఎస్, కాంగ్రెస్ కార్యకర్తల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. పోలీసులు కలుగచేసుకొని ఇరువురుని చెదరగొట్టారు. రాత్రివేళ అంబేద్కర్ చౌరస్తాలో రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాసులు, చందర్‌నాయక్, మండల అధ్యక్షుడు హరినారాయణగౌడ్, కోఆప్షన్ సభ్యుడు రహీం, నాయకులు మల్లికార్జున్, ఖైరత్, ఎంపీడీఓ రామ్మోహన్, సర్పంచులు వెన్నెల, కోమిటి, ఎంపీటీసీ చిన్ని, రవీందర్‌రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

మన్ననూర్: రాజకీయంగా జన్మనిచ్చిన అచ్చంపేట నియోజకవర్గ ప్రజల కోసం నా జీవితం అంకితం చేస్తానని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాల్‌రాజ్ అన్నారు. శనివారం అమ్రాబాద్ మండలంలో కొత్తగా ఏర్పాటు చేసిన ప్రశాంతినగర్ గ్రామంలో రూ: 20 లక్షల నిధులతో నిర్మించనున్న గ్రామ పంచాయితీ భవనం నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. సర్పంచ్ శ్రీరాం నాయక్, తహసీల్దార్ శ్రీకాంత్, ఎంపీడీఓ రామ్మోహన్ పాల్గొన్నారు.

అచ్చంపేట రూరల్: పట్టణంలోని ఓ ఫంక్షన్ హాలులో మైనార్టీ కార్పొరేషన్ నుంచి మంజూరైన 200 కుట్టు మిషన్లను ముస్లిం మహిళలకు ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నర్సింహాగౌడ్, వైస్ చైర్పర్సన్ శైలజారెడ్డి, మనోహర్, తులసీరాం, అమీనొద్దిన్, ఖలీల్, విష్ణుమూర్తి పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

అచ్చంపేట రూరల్: పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నర్సింహగౌడ్ అన్నారు. స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమంలో భాగంగా శనివారం పట్టణంలోని 20వ వార్డులో ఆయన స్వయంగా చీపురులతో వీధులను ఊడ్చారు. కార్యక్రమంలో కమిషనర్ శ్రీహరిరాజు, కౌన్సిలర్ రమేష్ రావు, సిబ్బంది పాల్గొన్నారు.

తెలకపల్లి: మండలంలోని రాకొండలో శనివారం పాలెం వ్యవసాయ కళాశాల రావేఫ్ విద్యార్థులు పారిశుద్ధ్యంపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే నష్టాలను వివరించారు. తడి, పొడి చెత్త వేర్వేరుగా సేకరించాలని సూచించారు. కార్యక్రమంలో శివ, లావణ్య, అమృత, సుమాంజలి, నాగవర్ష, నర్మదపాటిల్, తదితరులు పాల్గొన్నారు.



కులవివక్ష పాటిస్తే కేసులు

నాగర్‌కర్నూల్‌రూరల్: కులవివక్ష పాటిస్తే కేసులు నమోదు చేస్తామని రెవెన్యూ అధికారి సుదర్శన్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని చందుబట్లలో పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు, పంచాయతీ అధికారులు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు హాజరయ్యారు. చట్టం ముందు అందరు సమానమేనన్నారు. సర్పంచ్ రమేష్, ఉపసర్పంచ్ ఊశన్న పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఆశావర్కర్ల సమ్మె



జిల్లా వ్యాప్తంగా ఆశావర్కర్లు చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం నాటికి ఆరోరోజుకు చేరుకుంది. ఆయా మండల కేంద్రాలలో వినూత్నంగా నిరసన తెలిపారు. వెల్దండలో బతుకమ్మ ఆడుతూ నిరసన వ్యక్తం చేశారు. కల్వకుర్తి, తెలకపల్లి, ఉప్పునుంతలలో మానవహారం చేపట్టారు. అదేవిధంగా తాడూరు, కొల్లాపూర్‌లో నిరసన కార్యక్రమాలు కొనసాగాయి.

–సాక్షి, నెట్‌వర్క్

మత్స్యకారుల అభ్యున్నతే ధ్యేయం



కొల్లాపూర్ రూరల్: మత్స్యకారుల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని సింగోటం శ్రీవారి సముద్రం చెరువులోకి ఎనిమిది లక్షల చేప పిల్లలను అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన వదిలారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, మత్స్యకారులు పాల్గొన్నారు.

తెలకపల్లి: మండల కేంద్రంలోని పెద్ద చెరువులో లక్ష 45 వేలు, దాసుపల్లిలో 84 వేలు, గౌరారంలో 72 వేల చేపపిల్లలను ఎంపీపీ కొమ్ము మధు వదిలారు. ఉప సర్పంచ్ కృష్ణయ్య, ఎంపీటీసీ రమేష్, లక్ష్మమ్మ, సత్యనారాయణ పాల్గొన్నారు.

రూ.50వేల ఆర్థికసాయం

కోడేరు: మండలంలోని నాగులపల్లి తండాకు చెందిన రాత్లావత్ తేజ అనారోగ్యంతో బాధపడుతుండటంతో ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి బాధిత కుటుంబానికి రూ.50వేల ఆర్థికసాయం చేశాడు.

